RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 308 | శనివారం 25 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బత్తు లక్ష్మీనారాయణ, | పేజీలు :6 వెల:రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## అవినీతి జరిగితే కోర్టులు జోక్యం చేసుకుంటాయి

**-సీబీసీఐడీలోని సిట్‌తో విచారణ జరపాలని స్పష్టం**

**-జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పాలన**

హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న అవకతవకలపై తెలంగాణ హైకోర్టు దర్యాప్తునకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై సీబీసీఐడీ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇకపై హెచ్‌సీఏ కార్యకలాపాలను జస్టిస్ నవీన్‌రావు నేతృత్వంలోని అపెక్స్ కౌన్సిల్ పర్యవేక్షించాలని తన ఆదేశాల్లో పేర్కొంది.

హెచ్‌సీఏలో జరుగుతున్న అక్రమాలపై సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ నగేష్ భీమపాక కీలక వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీఏకు స్వయం ప్రతిపత్తి ఉన్నంత మాత్రాన న్యాయవ్యవస్థ పరిధి నుంచి తప్పించుకోలేదని తేల్చి చెప్పారు. అవినీతి, అక్రమాలు జరిగినప్పుడు పారదర్శకత కోసం కోర్టులు కచ్చితంగా జోక్యం చేసుకుంటాయని ఆయన పేర్కొన్నారు.

దర్యాప్తునకు హెచ్‌సీఏ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలతో హైదరాబాద్ క్రికెట్ సంఘంలోని వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.




## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

**-2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు**

**-ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత**

**-కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2011లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. నాడు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో వీరికి ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల



తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం వారిపై నమోదైన కేసులను కొట్టివేసింది.

## సమ్మె విరమించండి... ఇదే పరిష్కారం కాదు :

### పొన్నం ప్రభాకర్ రెడ్డి

**బాలాపూర్ రిపోర్టర్ - బి వెంకటేశం చారి (శుభోదయం న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెపై ప్రభుత్వ ప్రతినిధి, నేత పొన్నం ప్రభాకర్ రెడ్డి స్పందించారు. సమ్మె వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం చర్చల మార్గాన్ని ఎంచుకోవాలని, సమ్మెను వెంటనే విరమించాలంటూ కార్మికులకు సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం సమస్యలపై స్పందించడానికి సిద్ధంగా ఉందని, చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని ఆయన అన్నారు. ప్రజల నిత్యజీవనంపై సమ్మె ప్రభావం పడుతోందని పేర్కొంటూ, బాధ్యతతో వ్యవహరించాలని కార్మిక సంఘాలను కోరారు. అదేవిధంగా, కార్మికుల సమస్యలను ప్రభుత్వం గంభీరంగా పరిగణిస్తున్నదని, త్వరలోనే సానుకూల నిర్ణయాలు వెలువడే అవకాశముందని తెలిపారు. సమ్మె వల్ల ప్రజలే నష్టపోతున్నారు... చర్చలే శాశ్వత పరిష్కారం, పొన్నం ప్రభాకర్ రెడ్డి



## చర్చలతోనే పరిష్కారం.. ప్రాణాలు తీసుకోవద్దు:

### ఆర్టీసీ నేతలతో భట్టి విక్రమార్క



ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కలిసి జేఏసీ నేతలతో భేటీ అయిన ఆయన, సమస్యలు ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. ఇది మనందరి 'ప్రజా ప్రభుత్వం' అని, ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం తమకు లేదని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందని, అప్పట్లో కార్మికుల పట్ల పాలకులు కఠినంగా వ్యవహరించారని అన్నారు. తాము అలా చేయబోమని భరోసా ఇచ్చారు. వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం, ఇతర ప్రభుత్వ పనుల వల్ల తాము బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్లే శంకర్ గౌడ్ ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు

## కార్యకర్తలే టీడీపీకి అధినేతలు

### ప్రతి ఒక్కరూ నాయకుడిగా ఎదగాలి

**- టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు**

**-రాజకీయ పోరాటాలు చేశాను కానీ నేరగాళ్లతో పోరాడటం కొత్తగా ఉందని వ్యాఖ్యలు**

**-వైసీపీ ఒక కిల్లర్ పార్టీ అని, వారి ఆలోచనా విధానాన్ని అధ్యయనం చేయాలని సూచన**

**-దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతాలను ప్రస్తావిస్తూ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన సీఎం**

**- వైసీపీ విధ్వంసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని దిశానిర్దేశం**



"నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం నాకు కూడా కొత్తగానే ఉంది" అంటూ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## జులైలో మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నా:

### - విజయసాయి

**జులైలో మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తానన్న విజయసాయి**

**త్వరలోనే మీడియా రంగంలోకి కూడా అడుగుపెడతానని వెల్లడి**

**గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య**

**ఏపీలో మరో కొత్త రాజకీయ పార్టీ అవసరం ఉందని అభిప్రాయం**

**తన నివాసంలో ఈడీ సోదాల్లో ఏమీ దొరకలేదని స్పష్టం**



## ఆప్ కు ఇప్పుడు అధికారం, డబ్బే ముఖ్యం అయ్యాయి

### -: అన్నా హజారే

**-ఆప్‌కు షాక్.. రాఘవ్ చద్దా సహా ఏడుగురు ఎంపీల రాజీనామా**

**-తామంతా బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించిన ఎంపీలు**

**-ఆప్ నాయకత్వంపై అన్నా హజారే తీవ్ర విమర్శలు**

**-అధికారం, డబ్బుకే ఆప్ ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపణ**

**నిజాయతీ రాజకీయాల నుంచి ఆప్ పక్కకు తప్పుకుందన్న రాఘవ్ చద్దా**

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో శుక్రవారం పెను రాజకీయ దుమారం రేగింది. ఇటీవలే డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించబడిన రాఘవ్ చద్దాతో సహా ఏకంగా ఏడుగురు రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. తామంతా బీజేపీలో చేరుతున్నట్లు స్పష్టం చేయడంతో ఆప్ అధిష్ఠానం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఈ పరిణామంపై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందిస్తూ, ఆప్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారం, డబ్బుకే ఆప్ ప్రాధాన్యం ఇవ్వడమే ఈ పరిస్థితికి కారణమని ఆయన ఆరోపించారు.



RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in
శనివారం 25 ఏప్రిల్ 2026

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

## - ప్రజా దర్బార్ లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**అల్లూరి సీతారామరాజు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సురకత్తి లక్ష్మణ్ బాబు (శుభోదయం న్యూస్):**
సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ గ్రామంలో శుక్రవారం ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు సౌజన్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతీ దరఖాస్తుదారులు యొక్క సమస్యను క్షుణ్ణంగా విని సత్వర న్యాయం చేయాలని కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమం లో పలు మౌళిక సదుపాయాలు కల్పన కోసం వినతులు రాగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. భూ సంబంధ సమస్యలపై పలువురు విన్నవించారు. 516 ఈ రహదారి విస్తరణ పనుల్లో నష్టపరిహారం చెల్లించాలని పలువురు కోరగా స్పందించిన ఆమె పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలు ఆమె దృష్టిలో పెట్టగా వెంటనే సంబంధిత అధికారులు చరవాణీ లో మాట్లాడి పరిష్కారం చేశారు. సామాజిక పింఛన్లు తదితర సమస్యలపై త్వరలోనే కూటమి ప్రభుత్వం మంచి శుభవార్త చెబుతోందని చెప్పారు. దరఖాస్తు దారులు వారి యొక్క దరఖాస్తులపై చరవాణి నంబర్, ఆధార్ కార్డు నంబర్ ఖచ్చితంగా వేయాలని సూచించారు. పలు సమస్యలను ఆయా శాఖాధికారులకు ఆమె సిఫార్సు చేసి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు.

**-: కార్యకర్తల కష్టాలు మరువలేను, అందరికీ సముచిత స్థానం ఇస్తాం**

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు చైర్మన్ ఆధ్వర్యంలో శుక్రవారం

**-:కార్యకర్తలకు అండగా ఉంటాం**

కార్యకర్తలతో ఎమ్మెల్యే శిరీషా దేవి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్యకర్తల మనోభీష్టం ప్రకారం నడుచుకుంటానని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు, కష్టాలు నేరుగా చూసిన దానిని అని అందరినీ బాధ్యతగా చూస్తానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన నేను ఎప్పుడూ సహాయ సహకారాలు అందించటంలో ముందుతానని హామీ ఇచ్చారు. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన నేరుగా తనతో చెప్పాలని సూచించారు. పలు సమస్యలపై కార్యకర్తలు ఆమె దృష్టిలో పెట్టగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తానని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నుంచి ఎవరిని పోటీలో పెడితే వారికి అందరం కలిసికట్టుగా గెలిపించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలంటే స్థానిక సంస్థలు నిధులు చాలా ప్రాముఖ్యమన్నారు. కాబట్టి అందరూ సమష్టిగా గెలుపు గుర్రాలను ఎంపిక చేసు కోవాలని సూచించారు. తన వంతుగా ఎప్పుడూ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, ఈఎంసి డైరెక్టర్ గట్టి మాణిక్యం, మండల పార్టీ ఉపాధ్యక్షులు సురేష్, లబ్బర్తి తెదేపా నాయకులు వానపల్లి చిట్టిబాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు మరిసెట్ల వెంకటేశ్వర రావు, దూసర పాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావ్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదకరంగా మారిన గుంతల రోడ్డుపై స్పందించిన శీనన్న...

## అధికారులను పిలిపించి రోడ్డు మరమ్మతు చేయాలని ఆదేశం...

**కీసర : (**
ఏప్రిల్ 24. ప్రమాదకరంగా మారిన రోడ్డు దుస్థితిపై ప్రయాణికులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని స్పందించారు శీనన్న. ప్రజల డిమాండ్ మేరకు అధికారులను వినిపించి తక్షణమే రోడ్డులు మరమ్మతులు చేయించి ప్రమాదాలు నివారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంఘటన కీసర డివిజన్ పరిధిలోని నాగారం మెయిన్ రోడ్ లో చోటుచేసుకుంది. మెయిన్ రోడ్ పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడంతో ద్విచక్ర వాహనదారులు తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నారు. విషయం తెలుసుకున్న నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ( శీనన్న) స్వయాన గుంతల మయంగా మారిన రోడ్డును శుక్రవారం పరిశీలించారు. స్పందించిన శ్రీనివాస్ రెడ్డి నాగారం డివిజన్ ఏఈ రవి కిరణ్ సమస్య పై వివరించారు. సానుకూలంగా స్పందించిన ఏఈ రవి కిరణ్ తక్షణమే ఈ రాత్రి రోడ్డును మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా చూస్తామని వివరించారు. శ్రీనివాస్ రెడ్డితో వచ్చిన ప్రజలు శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

# ఆర్ టి సి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మెదక్ జిల్లా పి ఆర్ టి యు టిఎస్ సంఘం.



**మెదక్ టౌన్**
మెదక్ జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు ఆర్టీసీ కార్మికుల దీక్షా శిబిరం వద్దకు వెళ్లి నిన్న ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ కార్మికులు ఎవరు కూడా బలిదానాలు చేసుకోవద్దు అని విజ్ఞప్తి చేశారు. ఆర్ టి సి కార్మికుల పోరాటానికి పి ఆర్ టి యు టిఎస్ పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే ఆర్ టి సి కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ మరియు ఇతర బాధ్యులు పాల్గొన్నారు

# తుక్కుగూడ్గ్రూనూ పాఠశాల వార్షికోత్సవంలో కొండ విజయకుమార్ పాల్గొన్నారు

రంగారెడ్డి జి
తుక్కుగూడలోని జడ్పీహెచ్ఎస్ (గ్రూనూ) పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తి కొండ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు.
విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా ప్రతిభ కనబరచాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# వందకు పైగా అవార్డులు సొంతం చేసుకున్న ప్రముఖ చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్...





**మంచిర్యాల జిల్లా**
మంచిర్యాల జిల్లా కు చెందిన ప్రముఖ చిత్రకారుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, చిత్రకళా ఉపాధ్యాయులు ఐన చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఇప్పటి వరకు వందకు పైగా అవార్డు లు తన సొంతం చేసుకున్నారు... తను చిత్రకళలో చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ స్థాయి వివిధ సంస్థల నుండి చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఈ అవార్డులు అందించారు. ఈ సంవత్సరము లో జనవరి నుండి ఇప్పటికి ఏడు అవార్డు లు అందుకున్నారు. డా. భీంరావ్ అంబేద్కర్ జాతీయ స్థాయి అవార్డు, చత్రపతి శివాజీ మహారాజు అవార్డు, డా. బీ. ఆర్. అంబేద్కర్ అవార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు, ఇండియా ఇన్స్పిరేషన్ అవార్డు, యూనివర్సల్ అక్రివిమేంట్ అవార్డు, వరల్డ్ ఎక్సలేన్సి బుక్ ఆఫ్ రికార్డు లు, అవార్డు లు డిల్లీ, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఈ అవార్డు లు అందుకున్నారు. ప్రముఖ చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు లు రావడం చాలా సంతోషమని, చిత్రకళకు మరింత మంచి గుర్తింపు తెస్తామని, చిత్రకళా లో ఇంకా ఎన్నో సేవలు చేస్తానని జాతీయ స్థాయి చిత్రకళా సంస్థ లకు కృతజ్ఞతలు తెలిపారు... రాష్ట్రంలోని వివిధ చిత్రకారులు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు

# పారదర్శకమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలి

## -డిప్యూటీ కమిషనర్ శ్రీమతి వాణి

**ఘట్కేసర్,**
ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయంలో
మీటింగ్ హాల్ లో ఎలక్షన్ కి సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ శ్రీమతి వాణి , తహసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ (సర్) కార్యక్రమం అమలు పురోగతి, ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాల తొలగింపు, డూప్లికేట్ నమోదుల గుర్తింపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయిలో ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటరు జాబితా సిద్ధం చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలను కచ్చితంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని బూత్ లెవల్ ఆఫీసర్లకు సూచించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఘట్కేసర్ తహసిల్దార్ మరియు డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్ రెడ్డి పనులను పురోగతిని సమీక్షించి, అవసరమైన సూచనలు అందించారు. సూపర్వైజర్లు తమ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్లకు పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ (ఏఎంసి) వేణు గోపాల్ రెడ్డి, శ్రీ శశి కుమార్, శ్రీ సతీష్, బూత్ లెవల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే టీడీపీకి అధినేతలు

టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపించారు. "కడపలో ప్రభుత్వ భూముల పంపకాల్లో తేడాలు రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు హెచ్చరించారు.
అదేవిధంగా, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ, ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను సైతం బెదిరించారని ఆరోపించారు. "రోడ్ల మీదకు వస్తారు, రెచ్చగొడతారు, ప్రజలను ఇబ్బందులు పెడతారు. చర్యలు తీసుకుంటే దాన్ని రాజకీయం అంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్లి, సొంత కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపుతారు. కానీ తన కారు కింద పడిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తుచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, వాటి అమలులో పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.
"నన్ను అరెస్టు చేసినా, పార్టీని ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నాను. టీడీపీలో కార్యకర్తలే అధినేతలు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతాం. రైట్ రాయల్‌గా బతకాలి. పార్టీ ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని మీరు ఎదగాలి" అని ఆయన పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని గుర్తుంచుకుంటారని చంద్రబాబు హితవు పలికారు.

# జులైలో మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నా:

మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఏపీ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే జులై నెల నుంచి తాను మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో భాగంగా తన నివాసంలో ఈడీ సోదాలు ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రాజకీయాల్లోకి పునరాగమనం చేయడమే కాకుండా, త్వరలోనే మీడియా రంగంలోకి కూడా అడుగుపెడుతున్నట్లు విజయసాయి రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై విమర్శలు చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతకుముందు తన నివాసంలో జరిగిన ఈడీ సోదాలపై ఆయన స్పందించారు. అధికారుల సోదాల్లో ఎలాంటి ఆధారాలు లభించలేదని, తన వద్ద ఏమీ దొరకలేదని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. అయితే, ఈడీ తనను విచారణకు పిలిచే అవకాశం ఉందని అన్నారు.

# ఆప్ కు ఇప్పుడు అధికారం డబ్బే ముఖ్యం అయ్యాయి:

విలేకరులతో మాట్లాడిన అన్నా హజారే, పార్టీని వీడిన ఎంపీలు అంతర్గతంగా కొన్ని సమస్యలు ఎదుర్కొని ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. "ఏ నాయకుడైనా పార్టీని వీడితే, అది పార్టీ నాయకత్వం చేసిన తప్పే. ఆప్ సరిగ్గా పనిచేసి ఉంటే, దాని నాయకులు పార్టీని వీడి ఉండేవారు కాదు. స్వార్థం పెరిగినప్పుడు, మనుషులు తమ సిద్ధాంతాలను మరచిపోతారు" అని హజారే వ్యాఖ్యానించారు. "సమాజానికి, దేశానికి ప్రాధాన్యత ఇస్తూ పార్టీ పనిచేసి ఉంటే ఈ నాయకులు వెళ్లిపోయేవారు కాదు. కానీ వారు ఆ సూత్రాలను పక్కనపెట్టి అధికారం, డబ్బుపై దృష్టి పెట్టారు" అని ఆయన ఆరోపించారు. అదే సమయంలో, ప్రజాస్వామ్యంలో ఒక పార్టీని వీడాలా వద్దా అనేది వ్యక్తిగత హక్కు అని, ఎవరినీ బలవంతం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, పార్టీ మారడంపై రాఘవ్ చద్దా మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. రాజ్యసభలో ఆప్‌కు ఉన్న 10 మంది ఎంపీలలో ఏడుగురితో కలిసి బీజేపీ పార్లమెంటరీ వర్గంలో విలీనం కావడానికి గల కారణాలను ఆయన వెల్లడించారు. "నేను నా జీవితంలోని 15 సంవత్సరాలు అంకితం చేసిన ఆప్.. ఇప్పుడు నిజాయతీ రాజకీయాల నుంచి పక్కకు తప్పుకుంది. నేను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని. అందుకే పార్టీకి దూరంగా, ప్రజలకు దగ్గరగా వెళ్తున్నాను" అని చద్దా ఆవేదన వ్యక్తం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
శనివారం 25 ఏప్రిల్ 2026

# దాతల సహకారంతో గుడ్లూరులో స్వీటు హాట్ చల్లని మజ్జిగ పంపిణీ





గుడ్లూరు
ప్రకాశం జిల్లా గుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామసేవక్ మరియు యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో లింగారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు



రాచగండ్ల కేదారి సాయి లక్ష్మీ జన్మదినోత్సవం సందర్భంగా వారి భర్త సుబ్రహ్మణ్యం అలాగే సాయి లక్ష్మీ సహకారంతో మధ్యాహ్నం వేళలో చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. అలాగే గుడ్లూరు వాస్తవ్యులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు చెన్నారెడ్డి వెంకటరావు ధర్మపత్ని కామాక్షి సహకారంతో బిస్కెట్ల ప్యాకెట్లు, స్వీటు హాటు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు అజయ్ బాబు , నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు, ఇన్నమూరి సుధాకర్,ఎయిర్టెల్ చిన్న, , తుమ్మల పెంట కొండయ్య శెట్టి, ఇన్నమూరి గరటయ్య, అమరా మాల్యాద్రి,మరియు పాజర్ల బ్రహ్మం, ,గొల్ల.మణి కంఠ , వారు రామిశెట్టి సురేష్,మీడియా మిత్రుడు గుర్రం ఆదినారాయణ మరియు చెన్నారెడ్డి వెంకట్రావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూళ్లలో ప్రగతి కనబరిచిన ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పిడిఓ లకు ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్

గుడ్లూరు,
పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుడ్లూరు మండలంలో ఇంటి పన్ను వసూలులో ప్రగతి కనబరిచిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై వెంకటేశ్వరరావు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ లక్ష్మిలత, గుడ్లూరు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి నరేష్ లు ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రములు అందుకొని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక మరియు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారి మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి వర్ధంతికి రక్తదానంతో నివాళులు

కందుకూరు
కందుకూరు మండలం కొండముడుసు పాలెం గ్రామానికి చెందిన తలమంచి వంశీకృష్ణ తన తండ్రి అయిన తలమంచి శ్రీను యొక్క రెండవ వర్ధంతి సందర్భంగా స్వచ్ఛందంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేసి తన తండ్రికి ఘనంగా నివాళులర్పించాడు. ఈ సందర్భంగా



కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు గారు మాట్లాడుతూ వంశీకృష్ణ గతంలో కూడా తన తండ్రి మొదటి వర్ధంతికి ఇలాగే రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచాడని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నాడని ప్రశంసించారు. యువత అందరూ కూడా ఇలాగే తమ ఇష్టమైన వారికి రక్త దానంతో శుభాకాంక్షలు లేదా నివాళులు తెలియజేసి తద్వారా ఆపదలో ఉన్నవారికి సహాయపడి వారి ప్రాణాలు కాపాడాలని కోరారు.

# రైతు సేవా కేంద్ర సిబ్బందికి, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

## -మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్,

ఉలవపాడు,
మండలంలోని రైతు సేవ కేంద్రం నందు రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్ర సిబ్బందికి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కీ రెండు రోజులు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మొదటి రోజు శిక్షణలో భాగంగా అలగయపాలెం లోని ప్రకృతి సాగు చేయు పంట పొలాలను సందర్శించడం జరిగింది. వ్యవసాయ అధికారి డి. విజయ్ కుమార్ మాట్లాడుతూ రబీ పంట కోసిన వరి, వేరుశనగ పొలాలలో మిగిలిన తేమ ను ఉపయోగించుకొని పి ఎం డి ఎస్ (ప్రీ మాన్సున్ డ్రై సోయింగ్ ) కిట్స్ విత్తనాలను ఎకరాకు 15 కేజీ ల చొప్పున చల్లాలని ఈ కిట్లను 30 రకాల పప్పు ధాన్యాలకు, చిరుధాన్యాలకు. తీగ జాతి, నూనె




గింజలకు సంబంధించిన విత్తనాలు ఉంటాయి. వీటి ద్వారా అధిక ఆదాయంతో పాటు 45 రోజులు తర్వాత దున్ని నట్లయితే భూమి గుల్లబారి, భూసారం పెరిగి, ప్రధాన పోషకాలు అంది ప్రధాన పంట ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చును. కావున ప్రతి రైతు పి ఎం డి ఎస్ కిట్స్ వాడాలని, కావాల్సినవారు మీ గ్రామంలో రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. విజయ్ కుమార్, కందుకూరు డివిజన్ మాస్టర్ ట్రైని సునీత, ఎఫ్ ఎం టి. రేవతి, రమేష్, అరుణ మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సత్కారం...

కావలి,
రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ బెజవాడ రవికుమార్ ను నేషనల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ అలీమ్ ఘనంగా సత్కరించారు. నెల్లూరు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ జగన్ ఆధ్వర్యంలో రవికుమార్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అలీమ్ మాట్లాడుతూ.. రవికుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో బాడీ బిల్డింగ్ క్రీడకు పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన సారథ్యంలో యువ క్రీడాకారులకు మంచి ప్రోత్సాహం లభిస్తుందని, క్రీడ మరింత అభివృద్ధి చెందుతుందనికొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్కే కరిముల్లా ,చీదెళ్ల కిషోర్ గుప్తా,గునుపూడి శివ,కరీం తదితరులు పాల్గొన్నారు.

# అమర అద్వర్యం లో డీఎస్పీని కలిసిన వస్త్ర వ్యాపారస్తులు

కావలి,
అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్త ఆధ్వర్యంలో కావలికి నూతనంగా వచ్చిన డిఎస్పి వివి రమణ కుమార్ ని కలిసి సన్మానం చేసి తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రసాదాలు అందజేయడం జరిగినది. డీఎస్పీ ని కలిసిన వారు అమరావేదగిరి సుబ్బరాయుడు గుప్తా. అమరా



వెంకట నాగ మణికంఠ సాయి, మద్దుల వెంకట నరసింహ రావు, అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు తటవర్తి నరసింహం. అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ కమిటీ మెంబర్లు బచ్చు వెంకట మాధవరావు. సోమిశెట్టిఉమామహేశ్వర రావు. బృందావనం హౌసింగ్ కాలనీ కార్యదర్శి జలదంకి వెంకటేశ్వర్ల. డీఎస్పీ ని కలవడం జరిగినది.డీఎస్పీ ని కలిసిన సందర్భంలో డిఎస్పీ మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్య ఉన్న నేరుగా వచ్చి నన్ను కలవవచ్చు అని తెలపడం జరిగింది.

# వైభవంగా శ్రీ అంకమ్మ తల్లి అభిషేకం, పల్లకి సేవ




కందుకూరు, కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రతి శుక్రవారం జరిగే అభిషేకం ఈరోజు శుక్రవారం ఎంతో వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం, చందన అభిషేకం, కుంకుమభిషేకం నిర్వహించి అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించారు. అమ్మవారికి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు. మానుగుంట మహీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బల్లిపల్లి వెంకటరమణ. ధర్మపత్ని సులోచన ఉభయ దాతలుగా వ్యవహరించారు. అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం మహిళా భక్తులు లలితా సహస్రనామ పారాయణం ఆలపించారు. సాయంత్రం అమ్మవారికి పల్లకి సేవ ఎంతో వైభవంగా నిర్వహించారు. పల్లకి సేవ ముందు పడమటి పాలెం మహిళలు, శ్రీ సరస్వతీ నిలయం నటరాజ నాట్యమండలి చిన్నారుల కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంధన కొరత లేకుండా చూడాలి

జమ్మలమడుగు ఏప్రిల్ 24
జమ్మలమడుగులో ఇంధన కొరత తీవ్రంగా ఉందని, ఇంధన శాఖ అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలని జమ్మలమడుగు సీపీఎం పట్టణ కార్యదర్శి యేసుదాసు అన్నారు. ఈ సందర్భంగా వారు ఎన్జీవో కార్యాలయంలో మాట్లాడుతూ.. యుద్ధ ప్రభావం కారణంగా ఇంధనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఎటువంటి కొరత లేదంటూ చేస్తున్న ప్రకటనలో నిజం లేదన్నారు.



# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం:

## ఆదర్శ గ్రామాల దిశగా రంగారెడ్డి జిల్లా" డిపిఓ సురేష్ మోహన్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:-
రంగారెడ్డి జిల్లా: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి (ఇూా) సురేష్ మోహన్ జిల్లావాసులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, స్వచ్ఛత, సుస్థిరత లక్ష్యాల సాధనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.ఈ దిశగా గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవోలు (ఫీూఇూలు) కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో



పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం, పచ్చదనం, డిజిటల్ సేవలు వంటి అంశాల్లో మెరుగుదల కోసం క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు.గతంలో యాచారం మండలం మాల్ గ్రామం, నందిగామ మండలం కన్హ గ్రామాలు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు సాధించి జిల్లాకు గౌరవం తెచ్చాయని ఆయన గుర్తు చేశారు. అదే ఉత్సాహంతో ఈసారి మరిన్ని గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లాలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ, ప్రతి గ్రామాన్ని స్వచ్ఛంగా, స్మార్ట్‌గా, సుస్థిరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని సురేష్ మోహన్ తెలిపారు. ప్రజలు కూడా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీ వాసవి జ్యోతి యాత్ర-నేడు కావలి కి రాక

కావలి
పెనుగొండ నుండి చెన్నై వరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం &చారిటబుల్ ట్రస్ట్ వారు చెన్నై నుంచి పెనుగొండకు వెళ్లి పెనుగొండ క్షేత్రం శ్రీ వాసవి కన్యకా పరమేస్వరి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకుని అక్కడ నుండి వాసవిజ్యోతి ని చైన్నైకి తీసుకొనిపోవడం గత ఐదు సంవత్సరాల నుండి జరుగుతుంది.ఆదివారం వాసవిమాత జయంతి రోజు న సుమారు 3000 మందితో వాసవిజ్యోతి ని అమ్మవారు గుడికి తీసుకొని వెళతాము అని చెన్నై ట్రెస్ట్ నిర్వాహికులు తెలిపారు. ఈ వాసవిజ్యోతి ని పెనుగొండ నుండి మార్గ మాధ్యమంలో తాడేపల్లి గూడెం,ఏలూరు,హనుమాన్ జంక్షన్,కొత్తపట్నం,అలాగే ఈ రోజు కావలి కి రావడం జరిగింది,కావలి వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆలయంలో వాసవిజ్యోతి ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నైశ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం & చారిటబుల్ సభ్యులు బద్రినారాయన,విక్రమ్,కన్నా,ప్రశాంత్,చరణ్,దేవరాజ్,రాహుల్, నిలీష్,ఐగ్రేన్, కావలి వాసవి కన్యాకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు బచ్చు వీరస్వామి,అమర వేదగిరిగుప్తా, యేల్చురు వెంకట రవి,బొగ్గవరపు సత్య, సి వి సి సత్యం,మట్టా మల్లికార్జున, వేమరావు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 70వ సారి రక్తదానం చేసిన "కండ్లగుంట మధుబాబు"

కావలి,
తెలుగుదేశం నాయకులు, సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు శుక్రవారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో 70వసారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మధుబాబును పలువురు అభినందనలతో ముంచేత్తారు.కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు మధుబాబు నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో అత్యధికంగా రక్తదానం చేసిన వ్యక్తి మధుబాబునాయుడు అని పేర్కొన్నారు.గత15 సంవత్సరాలనుండి కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో మధుబాబు ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ,రక్తదాతలకు ఆదర్శంగా నిలిచారని ఆయన వివరించారు.ప్రచారానికి దూరంగా ఉంటూ, మధుబాబు తన రక్తదాన సేవను కొనసాగిస్తున్నారని డాక్టర్ బెజవాడ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు మధుబాబు నాయుడును ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, సభ్యులు బి. ప్రసన్నకుమార్, తలస్సేమియా డే కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పామూరు శ్రీధర్, నెల్లూరు రెడ్ క్రాస్ కాన్సర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ కలికి శ్రీహరిరెడ్డి, రెడ్ క్రాస్ మహిళా విభాగం సభ్యులు యం.జమున తదితరులు పాల్గొన్నారు. అనంతరం కండ్లగుంట మధుబాబునాయుడు తలసేమియా డే కేర్ సెంటర్ లో రక్తమార్పిడి చేయుంచుకుంటున్న చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం అందజేశారు.

# ట్రాఫిక్ పోలీసులును సత్కరించిన వాసవి వనిత క్లబ్ లెజండ్స్

కావలి,
శుక్రవారం నాడు క్యాలెండర్ ఈవెంట్ ప్రకారం వాసవిక్లబ్ వనిత లెజెండ్ ఆధ్వర్యంలో కావలి ట్రాఫిక్ పోలీసులు అయిన ా.ఖ.ఖాదర్ వలీ , కృష్ణారావు లకు శాలువలు కప్పి,స్వీట్ బాక్స్ ఇచ్చి, సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. ఓ పానుగంటి వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ పానుగంటి జ్యోతి,డిఓ ఇన్నమూరి హేమలత , ట్రెజరర్ తాత శైలజ, వాసవి క్లబ్ సభ్యురాలు గిరిజా,తదితరులు పాల్గొనడం జరిగింది.




# నిరుద్యోగ యువతకు దారి చూపిన నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:- రంగారెడ్డి జిల్లా"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో ఐదవ రోజు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం శుక్రవారం షాద్‌నగర్ మండలం ఫరూఖ్‌నగర్ మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడగా, షాద్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకరయ్య, మున్సిపల్ చైర్మన్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారి పద్మావతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు.

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. పారిశ్రామిక శిక్షణ సంస్థలు, సాంకేతిక శిక్షణ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ, పీజీ మరియు వృత్తి విద్యా కళాశాలల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు శిక్షణా కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు ఈ కోర్సులను వినియోగించుకుని ఉన్నత



స్థాయికి ఎదగాలని సూచించారు. 99 రోజుల కార్యక్రమం పూర్తయ్యేలోపు షాద్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని వ్యక్తం చేశారు.

శాసనసభ్యుడు వీర్లపల్లి శంకరయ్య మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి విద్యావంతులను తయారు చేస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ ఉపాధి అవకాశాలను పెంచుతున్నామని చెప్పారు. యువత, మహిళలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో సాంకేతిక శిక్షణ కేంద్రాలు, సమగ్ర పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు.విద్య మరియు ఉపాధి మధ్య వారధిగా నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన అభ్యర్థులను సమీకరించి నైపుణ్య కోర్సుల్లో నమోదు చేయించడం ద్వారా మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారించారు.నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో చేరడానికి ప్రభుత్వం ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ సౌకర్యాలను కల్పించింది. జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, తెలంగాణ నైపుణ్యాభివృద్ధి మిషన్, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్కిల్ ఇండియా డిజిటల్ వేదికల ద్వారా నమోదు చేసుకోవచ్చు. అలాగే సమీపంలోని ప్రజాసేవ కేంద్రాలను సందర్శించి కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా కూడా స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చని వివరించారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు, అధికారులు, భాగస్వామ్య సంస్థల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఐదవ రోజు కార్యక్రమం యువతలో అవగాహన పెంపొందించడమే కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వం, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బాబర్, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ అధికారులు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు, సాంకేతిక శిక్షణ కేంద్రాలు, పాలిటెక్నిక్, ఇతర వృత్తి విద్యా కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టిసి కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

## -కొత్తవారిని తీసుకుంటే ప్రజల తీర్పు మారుతుంది: బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:- ఇబ్రహీంపట్నంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తమ పూర్తి మద్దతు ప్రకటించారు. స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి బస్సు డిపో ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని, కార్మికుల పక్షాన గట్టిగా మాట్లాడారు.

ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికులను పక్కనబెట్టి కొత్తవారిని నియమించుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు కూడా తగిన సమయంలో తమ తీర్పుతో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకుంటారని హెచ్చరించారు.

కార్మికులు తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా, కార్మికులకు రావాల్సిన జీతాలు, భత్యాలు, ఇతర ప్రయోజనాలు ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

కొత్తగా డ్రైవర్, కండక్టర్ ఉద్యోగాలకు వెళ్లాలనుకునే నిరుద్యోగ యువతను కూడా ఆయన ఆలోచించమని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమాన్ని బలహీనపరచే చర్యలకు పాల్పడకుండా, కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం తక్షణమే చర్చలు ప్రారంభించి, కార్మికుల




సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉద్ధృతమయ్యే అవకాశముందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్, కౌన్సిలర్ ముత్యాల శ్యామల భాస్కర్, నాయిని సత్యనారాయణ, టేకుల రామ్ రెడ్డి, జక్క రవీందర్ రెడ్డి, జుర్రిగల అశోక్, జనిక శ్రీనివాస్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి రూ. 1కోటి ఎక్స్ గ్రెసియా ఇవ్వాలి

## శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే



హైదరాబాద్, ఏప్రిల్ 24: ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా ఆర్టీసీ ముషీరాబాద్ బస్ డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నదని డాక్టర్ గణేష్ గౌటే తీవ్రంగా విమర్శించారు. ఆర్టీసీ సమ్మెను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసిందన్నారు.

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి, రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చిందని పేర్కొన్నారు.

ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసే విషయం. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు.

కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చకపోవడం, సమస్యలను పరిష్కరించకపోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైందన్నారు. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన కుటుంబానికి ఒక కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. దీనితోపాటు, ఆర్టీసీ కార్మికులు ముందుగానే ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులు సమ్మెకు దిగినప్పుడు శివసేన పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా, 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి.

ఆర్టీసీ కార్మికులకు శివసేన పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. వారి హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తున్నాం, కొనసాగిస్తూనే ఉంటాం. ఆర్టీసీ కార్మికుల పక్షాన శివసేన ఎల్లప్పుడూ నిలుస్తుంది. తెలంగాణ సమాజం మొత్తం కూడా ఈ పోరాటంలో కార్మికుల పక్షాన నిలుస్తోంది. అయితే, ఈ సందర్భంగా నేను ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఎవరూ కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దు. మీ సమస్యల పరిష్కారం కోసం శివసేన పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాష్ట్ర కోర్టు మెంబర్ డాక్టర్ గణేష్ గౌటే, అధికార ప్రతినిధి మహేష్ కుమార్, బీసీ చైర్మన్ దాస్ సురేష్, సరస్వతి, గోపాల్, శంకర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొని ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలపడం జరిగింది.

# ఆర్టీసీ సమ్మె ప్రభావం, బస్సులు లేక కలెక్టరేట్ ఉద్యోగుల ఇబ్బందులు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:- రంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. బస్సులు రాకపోవడంతో సాధారణ ప్రజలతో పాటు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చేవారు ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడే పరిస్థితి ఉండగా, ప్రస్తుతం బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణం భారంగా మారింది.దీనితో ఉద్యోగులు తప్పనిసరిగా ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. అయితే ఆటో డ్రైవర్లు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ సమయానికి కార్యాలయానికి చేరుకోవడం కష్టంగా మారిందని, ప్రయాణ ఖర్చులు కూడా పెరిగిపోయాయని వారు చెబుతున్నారు.

ఇక కొందరు ఉద్యోగులు షేర్ ఆటోలు లేదా ఇతర ప్రయాణ మార్గాలను వెతుక్కుంటూ ఆలస్యంగా విధులకు హాజరవుతున్నారు. దీంతో కార్యాలయ పనితీరుపై కూడా ప్రభావం పడుతున్నట్లు సమాచారం. తక్షణమే ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని, ప్రజలు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కలెక్టరేట్ సిబ్బంది కోరుతున్నారు.

# గురు నానక్ విశ్వవిద్యాలయంలో ఎమర్జింగ్ టెక్నాలజీలపై అంతర్జాతీయ పరిశోధన సదస్సు విజయవంతం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:- హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న గురు నానక్ విశ్వవిద్యాలయంలో ఎమర్జింగ్ టెక్నాలజీలపై అంతర్జాతీయ పరిశోధన సదస్సు--2026ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించిన ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సదస్సును విశ్వవిద్యాలయ ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సాయిని మార్గదర్శకత్వంలో నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆహ్వానిస్తూ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ గురు నానక్ విశ్వవిద్యాలయం నూతన ఆవిష్కరణలకు, విలువల ఆధారిత విద్యకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గురు నానక్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంతో పాటు పరిశోధనలను ప్రోత్సహిస్తూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్య అందిస్తున్నదని వివరించారు. అంతర్జాతీయ అవకాశాలు, ఆధునిక సదుపాయాలతో విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సంస్థలతో పలు అవగాహన ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నారు.సదస్సులో దేశంలోని ప్రముఖ విద్య, పరిశ్రమ, ప్రభుత్వ రంగాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు, సిబ్బందికి తమ అనుభవాలను పంచుకున్నారు. భవిష్యత్తులో సాంకేతిక ఆవిష్కరణలను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలపై మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్సలర్లు, ప్రస్తుత విశ్వవిద్యాలయాధిపతులు, శాస్త్రవేత్తలు, ఇస్రో, ప్లాస్మా పరిశోధన సంస్థ, ఐఐటీలు, అంతర్జాతీయ సంస్థలు, ప్రముఖ సాంకేతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయ రెక్టర్, రిజిస్ట్రార్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

ఈ సదస్సులో కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, సాంకేతిక సమావేశాలు నిర్వహించగా ఎమర్జింగ్ టెక్నాలజీలలో తాజా అభివృద్ధులపై విస్తృత చర్చ జరిగింది. విద్యార్థులు, పరిశోధకుల భాగస్వామ్యంతో జరిగిన చర్చలు విశేష ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు మరింత ఆకర్షణ జోడించాయి.

ఈ అంతర్జాతీయ పరిశోధన సదస్సు--2026 అకాడమిక్ మరియు పరిశ్రమల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ, నూతన ఆవిష్కరణలకు దారితీసే వేదికగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు అఖిల పక్ష మద్దతు షరతులు పరిష్కరించాలని డిమాండ్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:-
ఆరుట్ల గ్రామంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు ఐక్యంగా నిలిచారు. కంబాలపెల్లి భాస్కర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.

గత నాలుగు రోజులుగా 32 ప్రధాన డిమాండ్లతో ఆర్టీసీ సిబ్బంది సమ్మె కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్లను వెంటనే మంజూరు చేయడం, ప్రభుత్వం కొనుగోలు చేసే ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీకే కేటాయించడం, ప్రైవేటీకరణకు తావు ఇవ్వకపోవడం వంటి అంశాలను కార్మికులు ప్రాధాన్యంగా ఉంచుతున్నారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను త్వరితగతిన భర్తీ చేయాలని, కార్మికులతో రోజుకు 8 గంటల పనికి బదులుగా 12 గంటల వరకు పనిచేయించడం శ్రమ దోపిడిగా పేర్కొన్నారు. అదనపు పని గంటలకు ఓటీ చెల్లింపులు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న అన్ని సౌకర్యాలు ఆర్టీసీ సిబ్బందికి కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్న



విధంగా కార్మికులకు యూనియన్ ఏర్పాటుకు హక్కు కల్పించాలని, సమ్మె చేస్తున్న కార్మికులతో ప్రభుత్వంవెంటనే చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎండి సలాం, చీరాల రమేష్, ఎండి యూసుఫ్ అలీ, చిందం శ్రీశైలం, భూపాల్, జంగయ్య, చంద్రయ్య, బడ్డు విజయ్, శ్రావణ్, సురేష్, పరమేష్, పూజారి రమేష్, రావుల చంద్రయ్య, వినోద్, బుగ్గ రాములు, గలాబ్ బాయ్, జనార్దన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఇక సమ్మెలో ఎల్ గణేష్, దేవరాజు, బుగ్గ రాములు, జంగయ్య, కృష్ణ, బోయపల్లి జంగయ్య, బండకాడి జంగయ్య, యాదగిరి, వెంకటేష్, ఐలయ్య, అజ్మత్, బీరప్ప, శేఖర్, నాగరాజు తదితర ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు

# 27 నుంచి వైఎంసీఏలో సమ్మర్ క్యాంప్



నారాయణగూడ, ఏప్రిల్ 24: వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్, నారాయణగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుంచి మే 30వ తేదీ వరకు 45వ వార్షిక 'వైఎంసీఏ సమ్మర్ క్యాంప్ -2026' ను నిర్వహిస్తున్నట్లు వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి ప్రిస్ట్ లీ గైస్ తెలిపారు. బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, లాన్ టెన్నిస్, టెబుల్ టెన్నిస్, షటిల్ బ్యాట్మింటన్, చెస్, వెస్ట్రన్ డాన్స్, యమగుచ్చి కరాటే, కిక్ బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, స్కేటింగ్ తదతర క్రీడా, సాంస్కృతిక పోటీల్లో శిక్షణ తరగతులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వివరాలకు సెల్: 7032660614లో సంప్రదించాలని ఆయన కోరారు.

# సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ ప్రారంభం





హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నూతనంగా నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. సుమారు రూ. 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ ట్రాక్‌ను సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ ౘ ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు సతీమణి శ్రీమతి కె. విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ప్రారంభించారు. వారి తో పాటు సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే. వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు ఈ వాకింగ్ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. జి.ఎం మాట్లాడుతూ, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సింగరేణి యాజమాన్యం ఈ సదుపాయాన్ని కల్పించిందని తెలిపారు. వ్యాయామం, నడక ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం జి.ఎల్ ప్రసాద ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎచ్ .అశోక్: డీజీమ్ (పర్సనల్) ఎస్. శ్రీధర్: సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ (సివిల్) , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, మరియు ఇతర సింగరేణి అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుడిపై దుర్భాషల ఆరోపణలు, ఎమ్మెల్యే ఐలయ్యకు 24 గంటల సమయం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:-
భువనగిరి/ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కొణిదల నరేష్‌పై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరుష పదజాలంతో అవమానించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పీఎస్) నాయకులు ఎమ్మెల్యేను బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వివరాల్లోకి వెళ్తే... వికలాంగులకు ప్రభుత్వం ప్రకటించిన మూడు చక్రాల స్కూటీల పంపిణీపై సమాచారం తెలుసుకునేందుకు నరేష్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందనపై అసంతృప్తి వ్యక్తమవుతూ, నరేష్‌ను అవమానకరంగా దూషించారని ఆరోపించారు. ఈ ఘటనను ఖండిస్తూ రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలోని వికలాంగుల భవనంలో శుక్రవారం విహెచ్పీఎస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ, వికలాంగుడిని అవమానించడం అత్యంత ఖండనీయమని అన్నారు. ప్రజాప్రతినిధిగా



ఉండి ఇలాంటి ప్రవర్తన అనుచితమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 24 గంటలలోపు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఆయన క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కూటీలను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

వికలాంగుల పట్ల గౌరవం చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అలాంటి స్థాయిలో ఉండి అవమానకరంగా ప్రవర్తించడం సమంజసం కాదని జంగయ్య వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షుడు యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవానికి ఘన ఏర్పాట్లు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:-
ఇబ్రహీంపట్నం: శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవాన్ని ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రసిద్ధ క్షేత్రంలో జరగనున్న బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవానికి సంబంధించి ఆహ్వాన పత్రికను శుక్రవారం ఎమ్మెల్యేకు ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నంలోని స్వయంభు లక్ష్మీనరసింహస్వామి అత్యంత మహిమాన్వితుడని, భక్తుల కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధి చెందినదని అన్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అలాగే స్వామివారికి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్, మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఆకుల ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు దారు రాఘవేందర్ రావు, రాందాస్ నాయక్ తదితర ప్రజాప్రతినిధులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి దేవరశెట్టి ప్రవీణ్ కుమార్, ఆలయ సిబ్బంది మరియు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు. భక్తుల రాకపోకలకు, వసతి, తాగునీరు, భద్రత వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ ఉత్సవాలు భారీగా భక్తులను ఆకర్షించే అవకాశం ఉన్నందున ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు

# "దేశం కోసం ప్రాణాలర్పణకు సిద్ధమైన యోధుడు... సూర్యాపేట జిల్లాకు గర్వకారణం సందీప్ యాదవ్‌కు ఘన సత్కారం!"

**-దేశ సేవే లక్ష్యంగా బాల్యం నుంచే ఎదిగిన సైనికుడు వీరబోయిన సందీప్ యాదవ్**

**-17 ఏండ్లుగా సరిహద్దుల్లో అహర్నిశలు గస్తీ -"ఆపరేషన్ సిందూరి"లో కీలక పాత్ర**

**- సూర్యాపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచిన వీర జవాన్ సందీప్ యాదవ్**

**-జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఆత్మీయుల గ్రామస్థులు**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన సందీప్ యాదవ్ (తండ్రి: సోమయ్య) దేశ భద్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఓ నిజమైన భారత సైనికుడు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన, చిన్ననాటి నుండే దేశం కోసం సరిహద్దుల్లో సేవ చేయాలనే మహోన్నత సంకల్పంతో ఎదిగి, ఆ లక్ష్యాన్ని సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడు.

బాల్యం నుండే దేశభక్తి భావనతో పెరిగిన సందీప్ యాదవ్, కష్టనష్టాలను లెక్కచేయకుండా తన లక్ష్య సాధనలో నిరంతరం శ్రమించాడు. ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్నప్పటికీ, తన పట్టుదల, క్రమశిక్షణతో భారత సైన్యంలో చోటు సంపాదించి, తన గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు.

ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో గస్తీ నిర్వహిస్తూ, శత్రువుల కదలికలను క్షణక్షణం గమనిస్తూ దేశాన్ని రక్షించే బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తున్నాడు. అతని సేవలు కేవలం ఉద్యోగం కాదు... అది దేశంపై ఉన్న ప్రేమకు నిదర్శనం. ఇటీవల నిర్వహించిన లి"ఆపరేషన్ సింధూరి"లిలో కీలక పాత్ర పోషించి, తన ధైర్యసాహసాలతో



ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నాడు.

గత 17 ఏళ్లుగా భారత సైన్యంలో వివిధ రాష్ట్రాల్లో సేవలందిస్తూ, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశ రక్షణలో తన వంతు పాత్రను సమర్థంగా పోషిస్తున్నాడు. వర్షం, గాలి, మంచు, ఎండ వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, నిజమైన యోధుడిగా నిలుస్తున్నాడు.

ఇలాంటి ధైర్యవంతుడైన సైనికుని జన్మదినాన్ని పురస్కరించుకొని లింగంపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత, స్నేహితులు కలిసి కేక్ కట్ చేసి, పూలహారాలతో సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. దేశ సేవలో ఉన్న సైనికుని పట్ల గౌరవాన్ని వ్యక్తం చేస్తూ, ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.



ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ -- "దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని సైనికులే నిజమైన హీరోలు. సందీప్ యాదవ్ వంటి వారు ఉండడం మనందరికీ గర్వకారణం" అని అన్నారు. యువత దేశభక్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు

# మన్నెగూడ మహోనియా ఆసుపత్రి నిర్లక్ష్యం

## -, అమాయక మహిళ మృతి -మృతి చెందిన మహిళపై చికిత్స పేరుతో డబ్బుల వసూళ్లు

## -మృతురాలి కుటుంబ సభ్యుల ఆగ్రహం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:- మన్నెగూడలోని మహోనియా ఆసుపత్రిలో జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోల్కంపల్లికి చెందిన కట్టెల దివ్య (వయస్సు 27 సంవత్సరాలు) అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం మహోనియా ఆసుపత్రిలో చేరింది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, దివ్య ఆరోగ్య పరిస్థితి బాగాలేక మహోనియా ఆసుపత్రిలో చేరగా, వైద్యులు సరైన చికిత్స అందించలేదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఆమె మృతి చెందిన తర్వాత కూడా జీవించి ఉన్నట్లుగా చూపిస్తూ చికిత్స కొనసాగుతున్నట్లు చెప్పి డబ్బులు వసూలు చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. కుటుంబ సభ్యులు డబ్బులు చెల్లించిన తరువాతే ఆమె మృతి చెందినట్లు వెల్లడించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ఈ విషయంపై మృతురాలి భర్త తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, "నా భార్యను కాపాడాల్సిన వారు నిర్లక్ష్యం వహించారు. ఆమె చనిపోయిన తర్వాత కూడా మాకు నిజం చెప్పకుండా డబ్బులు అడిగారు. మా పరిస్థితిని ఉపయోగించుకుని మోసం చేశారు. ఇది వైద్యం కాదు, అమానుషం" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

ఘటన తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తి స్థాయి విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.స్థానికంగా ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారగా, ప్రజలు కూడా వైద్య సేవలపై నమ్మకం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై అధికార యంత్రాంగం స్పందించి సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, నిర్లక్ష్యం నిరూపితమైతే సంబంధిత వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మహేశ్వరం మండల్ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన శ్రీరాములు అందెల

## -ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి - శ్రీరాములు అందెల

(హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి:) రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెలో భాగంగా ఈరోజు మహేశ్వరం మండలం ఆర్టీసీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు మహేశ్వరం మండల కేంద్రం బస్ డిపోకు చేరుకొని ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలిచారు. అనంతరం శ్రీరాములు ఆర్టీసీ కార్మికులతో కలిసి ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని...ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే ప్రజా రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు...కావున ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకుని ఆర్టీసీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి అని....వారు కోరిన న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు టి యాదిష్ , జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్ , జిల్లా నాయకులు మిద్దె సుదర్శన్ రెడ్డి , పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రుద్ర నాగరాజ్, గిరిజన మూర్చ రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, ఉపాధ్యక్షులు నేనావత్ రూప్ సింగ్, కాసాని ఆనంద్ గౌడ్, కంది శీను, మోర్చా అధ్యక్షులు పాండు, రఘువీర్, సర్పంచ్ కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ సురేష్, పాండు నాయక్, చిన్నం జంగయ్య,



మహేందర్, సందుల గణేష్, లోకేష్ చంద్రకాంత్, వెంకట్, మాజీ కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, రాజమోని రాజు ముదిరాజ్, జపాల సుధాకర్, బాకీ విలాస్, శ్రీను, రవి నాయక్, ముఖేష్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, నితిన్ రెడ్డి, జెడి పవన్, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ 3 వ రోజు సమ్మెకు సంఘీభావం తెలిపిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.

(హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి:)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం డిపో వద్ద కార్తీక్ రెడ్డిమాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వము తమ మేనిఫెస్టో ద్వారా ఎన్నికల వాగ్దానాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో ప్రకారం వెంటనే ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికులు న్యాయపరమైన హక్కుల డిమాండ్ల సాధనకై చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ సర్కార్ దిగివచ్చి పరిష్కరించే వరకు మీ వెంటే ఉంటామన్న బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి . రాజేంద్రనగర్ మరియు మహేశ్వరం బస్ డిపోల వద్ద ఆర్టీసీ కార్మికులు 3వ రోజు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు..




# అక్రమ పశువధపై వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలి

## -జీహెచ్ఎంసీని ఆదేశించిన హైకోర్టు

## -తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్



హైదరాబాద్, ఏప్రిల్ 24: గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో పశువుల అక్రమ రవాణా, పశువధకు సంబంధించిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ జీహెచ్ఎంసీ కమీషనర్, జీహెచ్ఎంసీ (చార్మినార్ జోన్) డిప్యూటీ కమీషనర్ ను ఆదేశించారని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. ఈ రిట్ పిటీషన్ ను తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో దాఖలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కాచిగూడ లోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ చట్టంలోని వివిధ నిబంధనలను అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం... ఇబ్బంది కలిగించే విధంగా జంతువులను ఉంచడం, కమిషనర్ లిఖితపూర్వక అనుమతి లేకుండా మానవ వినియోగం కోసం పశువులను నగరంలోకి తీసుకురావడం నిషిద్ధమని అన్నారు. వేలాది పశువులను అనుమతి లేకుండా నగరంలోకి తీసుకువచ్చి అక్రమంగా వధిస్తున్నారని గోశాల ఫెడరేషన్ తరపున న్యాయవాది జివిల్ నరసింహారావు వాదించారని ఆయన పేర్కొన్నారు. పదేపదే విన్నవించుకున్నప్పటికీ, ముఖ్యంగా బక్రీద్ సమయంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఒక సంక్షిప్త నివేదికను కోర్టు ముందు ఉంచాలని న్యాయమూర్తి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారని ఆయన తెలిపారు

# ప్రొహిబిటెడ్ భూములపై భారీ లావాదేవీలు, మహేశ్వరం మండలంలో భూ వివాదం







హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 24:- రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం మండలంలోని మనసాన్పల్లి గ్రామంలో భూ వివాదం తీవ్ర రూపం దాల్చింది. సర్వే నంబర్లు 85, 86, 35, 36లో ఉన్న భూములపై కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వివాదం తాజాగా అర్ధరాత్రి జరిగిన ఘటనతో మరింత ముదిరి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది.వట్టేలా మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం, 2005లో దద్వయి అంజప్ప, దద్వయి మల్లప్పల నుండి 13 ఎకరాల భూమిని సుమారు రూ.1 కోట్లకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఆ భూమి అప్పటికే ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉండడంతో ఇప్పటివరకు భూమి స్వాధీనం ఇవ్వలేదని ఆరోపించారు. అనంతరం పలుమార్లు చెల్లింపులు జరిపినట్లు పేర్కొంటూ, ఒకసారి రూ.86 లక్షలు, 2021లో మరోసారి రూ.7.20 కోట్లు చెల్లించినప్పటికీ హక్కులు ఇవ్వలేదని వాపోయారు.ఇదే భూములకు సంబంధించి మధుసూదన్ రెడ్డి, రాజా సక్సేనా పేర్లపై సుమారు 100 ఎకరాలకు జీపీఏలు ఇవ్వడం ద్వారా మరింత గందరగోళం నెలకొన్నట్లు సమాచారం. ఈ ప్రక్రియలో స్థానిక రైతులను ఒత్తిడికి గురిచేసి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇక వివాదం ముదిరిన నేపథ్యంలో సుధాకర్ అనుచరులు అర్ధరాత్రి సమయంలో పొలం చుట్టూ ఏర్పాటు చేసిన ప్రీకాస్ట్ ప్రహరీ గోడలను తొలగించిన ఘటన కలకలం రేపింది. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ వ్యవహారంలో ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ (రావఫ్ఙఅశీఅ 22-ూ)కు సంబంధించిన నిబంధనలు ఉల్లంఘించబడినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్న భూములపై లావాదేవీలు చట్ట విరుద్ధమని, దీనిపై సమగ్ర విచారణ అవసరమని సూచిస్తున్నారు. తాను కొనుగోలు చేసిన భూమికి తక్షణం హక్కులు కల్పించాలని, మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వట్టేలా మల్లేష్ రెవెన్యూ మరియు పోలీస్ అధికారులను కోరారు. ఈ ఘటనతో గ్రామంలోని రైతుల్లో భూముల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని నిజానిజాలు వెలికితీసి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు

# గ్రామ స్వరాజమే దేశానికి బలం

## - సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

(:హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో.. సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, బొజ్జం మల్లేష్, శివకుమార్, మంగ రాధిక, గ్రామ పెద్దలు బక్కని రవి మాదిగ మహేందర్, అశోక్, రాజు, నవీన్, రాఘవేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

